

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి

- చిన్నకిష్టాపూర్ ఎక్స్‌రోడ్‌లో డివైడర్‌ను ఢీకొని యువకుడు
- తిమ్మారెడ్డిపల్లి శివారులో వ్యక్తి
- ధర్మసాగర్ గేట్ వద్ద కారును బైక్ ఢీకొనగా మరొకరు
- పోతిన్‌శెట్టిపల్లిలో రెండు బైక్‌లు ఢీకొనడంతో మహిళ

7



కమిషనరేట్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్‌లో మొక్కను నాటి నీరు పోస్తున్న సీపీ అనురాధ

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

- సీపీ అనురాధ

సిద్దిపేట క్రైం, జూలై 31: నాటి ప్రతీ మొక్కను కాపాడాలని, నేటి మొక్కలే రేపటి వృక్షాలని సిద్దిపేట సీపీ అనురాధ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం కమిషనరేట్ కార్యాలయ ఆవరణ లోని పరేడ్ గ్రౌండ్‌లో మొక్కలు నాటి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాట డానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి 800 మొక్కలు నాటినట్లు తెలిపారు. నాటిన ప్రతీ మొక్కనూ సంరక్షించాలని అధికారులకు, సిబ్బం దికి ఆమె సూచించారు. అలాగే ప్రతి పోలీస్‌స్టేషన్‌లో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్.మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ పూర్ణచందర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీ సర్ యాదమ్మ, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీబాబు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, ఇన్‌స్పెక్టర్‌లు, సీఐలు, కమి షనర్ కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలి

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా పోలీసు అధికా రులకు సీపీ అనురాధ సూచించారు. బుధవారం ఆమె పోలీస్ అధికారు లతో కమిషనర్ కార్యాలయంలో కేసులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న కేసుల్లో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి ఏసీపీ, సీఐలను అడిగి తెలుసుకున్నారు. చోరీల కేసులను అన్నికోణాల్లో పరిశోధించి త్వరగా చేధించాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టిసారించాలని చెప్పారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ దరఖాస్తుదారుడితో సంబంధిత ఎస్ఐ తప్పకుండా మాట్లాడి సమ స్యను తెలుసుకుని పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. తరుచూ నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని చెప్పారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుగ్మతల గురించి కాలేజీలు, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్.మల్లారెడ్డి, ఏసీపీలు మధు, సతీష్, రవీందర్, శ్రీనివాస్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

తినేదెట్లా!

చెత్తకుండీ పక్కన, వర్షంలోనే రోగుల సహాయకుల భోజనాలు

- విశ్రాంతి భవనంలో వంటశాల ఏర్పాటు
- మలమూత్ర విసర్జనకూ ఇబ్బందులే
- సిద్దిపేట జీజీహెచ్‌లో వింత పోకడలు!
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వైనం

సిద్దిపేటటౌన్, జూలై 31 : ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలన్న సంకల్పంతో గత ప్రభుత్వం వివిధ వైద్య చికిత్సల నిమిత్తం వచ్చే రోగులు వారి బంధువులకు నాణ్యమైన భోజనం అందించేందుకు శ్రీకారం చుట్టింది. రోగుల బంధువులకు ఉదయం, మధ్యాహ్నం సమయంలో హరే రామ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా భోజనాన్ని అందిస్తున్నారు. ఆసుపత్రిలోని రోగుల విశ్రాంతి భవనంలో కూర్చొని తినాల్సిన ఉండగా కొన్ని నెలలుగా ఎండలో, వానలో తడుస్తూ, చెత్త కుండీల పక్కన కూర్చుని భోజనం చేస్తున్నారు. గాలి వీచినపుడు పెద్ద చెత్తకుండీ నుంచి వస్తున్న దుర్వాసనకు రోగుల బంధువులు కడుపునిండా భోజనం చేయలేకపోతున్నారు.

విశ్రాంతి భవనంలో వంటలు..


మూడు వందల పడకల ప్రభుత్వ జనరల్ ఆసుప త్రిలో నిత్యం వేలాది సంఖ్యలో అవుట్ పేషంట్‌లు (ఓపీ), అలాగే గర్భిణులు చికిత్స కోసం వస్తుంటారు. వారితో పాటు జనరల్ మెడిసిన్, సర్జన్, గర్భిణులు ప్రసవం కోసం ఆసుపత్రిలో అడ్మిట్ అవు తున్నారు. ఇలా ఆసుపత్రిలో చేరిన రోగులకు ప్రభుత్వం నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తు న్నది. అయితే, వారికి అందించే ఆహారాన్ని ఆసుపత్రిలో ఆవరణలో వం డాల్సిన సదరు కాంట్రాక్టర్లు ఏకంగా రోగుల బంధువుల కోసం కేటాయించిన విశ్రాంతి భవనంలో వంటలు చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణలో వండాల్సిన వంటలు విశ్రాంతి భవనంలో, విశ్రాంతి భవనంలో తినాల్సిన రోగుల బంధువులు ఆవరణలో తింటున్నారు.



చెత్తకుండీ దుర్వాసనల మధ్య భోజనం చేస్తున్న రోగుల బంధువులు



రోగుల సహాయకుల విశ్రాంతి భవనంలో వంటలు వండుతున్న దృశ్యం



విశ్రాంతి భవనంలోని మూత్రశాలలకు తాళాలు వేసిన కాంట్రాక్టర్లు



ఆసుపత్రిలో కింద కూర్చుని భోజనం చేస్తున్న రోగుల సహాయకులు

పరిసరాలు కంపు..కంపు

సిద్దిపేటలోని జీజీహెచ్ ఆసుపత్రిలో రోగుల బంధు వుల కోసం ఏర్పాటు చేసిన గదిలో వంటలు వండుతుం డటంతో, రోగుల బంధువులు మలమూత్ర విసర్జన, స్నానాలు చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగుల బంధు వులు, సహాయకులను ఆసుపత్రి సిబ్బంది ఉదయం, రాత్రి సమ యాల్లో అనుమతించపోవడంతో ఆసుపత్రిలో ఏదో ఒక మూలన పడుకుంటున్నారు. విశ్రాంతి గది ఆవరణలో మగ, ఆడ అనే తేడా లేకుండా అందరూ బహిరంగ మల మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో ఆసుపత్రి ఆవరణ మొత్తం దుర్వాసన వెదజల్లుతున్నది.

ఎవరికీ చెప్పుకోలేని మహిళలు

జీజీహెచ్‌కు సిద్దిపేట జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా రోగులు వస్తుంటారు. చికిత్స నిమిత్తం ఒక్కోసారి వారం రోజుల వరకు అడ్మిట్ అవ్వాల్సి ఉంటుంది. అయితే రోగుల వెంట మహిళల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. విశ్రాంతి గది, మూత్ర శాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మగవారు ఎక్కడ పడితే అక్కడ మూత్రవిసర్జన చేస్తుండగా మహి ళలకు సరైన బాత్‌రూంలు లేక అవస్థలు పడుతున్నారు. ఎవరు లేని సమయం చూసి స్నానాలు కూడా అక్కడే చేయాల్సి వస్తున్నది. వంటశాలకు వేరే గది కేటాయించి రోగుల విశ్రాంతి గదిని ఇచ్చేయాలని అధికారులు సూచి స్తున్నా సదరు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యఅధికా రులు స్పందించి రోగుల బంధువుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గదిని కేటాయించాలని కోరుతున్నారు.



ఆసుపత్రిలోని రోగుల సహాయకుల విశ్రాంతి భవనం



ఆసుపత్రిలోని ఓ చెట్టు కింద కూర్చుని భోజనం చేస్తున్న బాలుడు

దుబ్బాక.. దుస్థితి

- కలగానే మాస్టర్ ప్లాన్
- అర్ధాంతంగా ఆగిన రింగ్‌రోడ్
- విస్తరణకు నోచుకోని అంతర్గత రోడ్లు

దుబ్బాక, జూలై 31 : దుబ్బాక అభివృద్ధిపై నీలినీడలు కమ్ము కున్నాయి. ఏళ్లుగా ప్రతిపాదించిన పనులకూ మోక్షం కల గడం లేదు. పట్టణ అభివృద్ధిపై అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదు. దుబ్బాక పురపాలికకు హారంగా భావిస్తున్న మాస్టర్ ప్లాన్ కోసం దశాబ్దాల క్రితం ప్రతిపాద నలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలు ఇప్పటికీ పట్టాలు ఎక్కలేదు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా రింగ్ రోడ్డు, ప్రధాన రహదారుల విస్తరణ, అంతర్గత రహదారులు వంటి పనులు ప్రతిపాదించారు. ఇందులో కొన్ని పనులు ప్రారంభించినా.. నిధులు లేవని వాటిని పక్కన పెట్టడంతో పూర్తిస్థాయి మాస్టర్ ప్లాన్ అమలు అటకెక్కినట్లు అయింది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన రింగ్ రోడ్డు పనులూ అసంపూర్తి గానే వదిలేశారు. సుమారు రూ.250 కోట్లతో పలు రహదారు లను అభివృద్ధి చేయాలని నిర్ణయించినా.. అది అమలులోకి వచ్చేలా కనిపించడం లేదు. మరికొన్ని పనులకు రాజకీయ గ్రహణం పట్టినట్లు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. దీంతో దుబ్బాక పరిస్థితి దయనీయంగా మారుతోంది.

నిలిచిన పనులు

దుబ్బాక పట్టణం ఆరు వీలిన గ్రామాలతో కలిపి 69 స్క్వేర్ కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. రోజురోజుకూ ప్రజల అవసరాలు పెరుగుతుండటంతో పట్టణంలోని ఏడు ప్రధాన రహదారులను వంద ఫీట్లుగా విస్తరించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పట్టణంలోకి వచ్చే చేర్వాపూర్ రహదారి నుంచి బైపాస్ గుండా పెద్దచీకోడు రహదారి, చత్రపతి శివాజీ విగ్రహం వద్ద నుంచి దుంపలపల్లి వార్డు శివారు (చిన్నగుండవెళ్లి రహదారి వరకు), దుంపలపల్లి నుంచి చేర్వాపూర్ రహదారి, అంబేద్కర్ నగర్ నుంచి చెల్లాపూర్ వార్డు సరిహద్దు (ముస్తాబాద్ రహదారి), శాస్త్రీ విగ్రహం నుంచి మల్లాయపల్లి రహదారి వరకు విస్తరించాలని భావిం చారు. వీటిలో ముస్తాబాద్ నుంచి దుబ్బాక అంబేద్కర్ రహ దారి విస్తరణకు రూ. 12 కోట్ల కేంద్ర నిధులు మంజూర య్యాయి. సుమారు 8.1 కిలోమీటర్ రహదారికి గాను ఏడు కిలోమీటర్ల వరకు మొదటి లేయర్ పూర్తి చేశారు. తర్వాత ఎన్నికలు రావడం, నిధులు మంజూరు కాకపోవడం వంటి కారణాలతో కాంట్రాక్టర్ పనులు వదిలేసి వెళ్లిపోయాడు.



దుబ్బాకలో మట్టితోనే ఆగిపోయిన రింగ్‌రోడ్డు



దుబ్బాక- చెల్లాపూర్ రహదారి

అతీగతిలేని రింగ్‌రోడ్డు

దుబ్బాక పట్టణంలో విలీన గ్రామాలను కలిపి రింగ్‌రోడ్డు ఏర్పాటుకు దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి ప్రతిపాదనలు తయారు చేశారు. చేర్వాపూర్ నుంచి దుంపలపల్లి, చేర్వా పూర్ మారెమ్మ నుంచి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం గుండా కొత్తపార్మేషన్‌తో రోడ్డుకు రూపకల్పన చేశారు. ఆయన మరణం తరువాత ఈ రోడ్డుకు గ్రహణం పట్టింది. గత ప్రభుత్వ హయంలో మున్సిపల్ నిధుల నుంచి చేర్వాపూర్ రహదారి గుండా దుంపలపల్లి రహదారిని కలుపుతూ, సబ్‌రి జిస్ట్రేషన్ వరకు న్యూపార్మేషన్ రోడ్డు పనులు పూర్తి చేశారు. మట్టిపోసిన అధికారులు నిధులు లేక వదిలేశారు. దుబ్బాక లోని విలీన గ్రామాలైన చేర్వాపూర్, దుంపలపల్లి, చెల్లాపూర్, మల్లాయపల్లి, లచ్చపేట, దర్మాజీపేట వార్డులను కలుపుతూ, రింగురోడ్డు ప్రతిపాదన అటకెక్కింది.



దుబ్బాక రహదారుల విస్తర్ణకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూట్‌మ్యాప్

విస్తర్ణకు నోచుకోని అంతర్గత రోడ్లు

దుబ్బాకలోని అంతర్గత రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. మాస్టర్‌ప్లాన్ ప్రకారం అంతర్గత వీధి రహదారులు 60 నుంచి 30 ఫీట్ల వరకు విస్తరించాల్సి ఉంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం అంతర్గత రహదారులను మూడుగా విభజిం చారు. కమర్షియల్ జోన్‌లో రోడ్లను 60 ఫీట్లకు విస్తరించా లని, మిక్స్‌డ్ జోన్‌లో 60 నుంచి 30 ఫీట్ల వరకు, రెసిడెన్షి యల్ జోన్‌లో 30 ఫీట్ల రోడ్లు ఉండాలని నిర్ణయించారు. అయితే, ఈ మేరకు రోడ్ల విస్తరణ జరగకపోగా, వాటి వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




ముస్తాబాద్- దుబ్బాక రహదారిలో కేసీఆర్ స్కూల్ వద్ద ఏర్పడిన పెద్ద గుంతలో నిలిచిన నీరు

ఆ ఇంట.. సర్కారీ కొలువుల పంట

- పోటీ పరీక్షల్లో రాణించిన తోబుట్టువులు
- ఆనందంలో రైతు కుటుంబం

తొగుట, జూలై 31 : ప్రభుత్వ ఉద్యోగం ఒక్కటి రావడమే గగనమైన ఈ రోజుల్లో ఆ రైతు ఇంట్లో ఉన్న ముగ్గురు తోబుట్టువులూ సర్కారీ కొలువులు సాధించి మన్ననలు పొందుతు న్నారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి పెరి గిన వారు.. తమ తల్లిదండ్రుల కష్టాలను ఎదురీది పోటీ పరీక్షల్లో రాణించి అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు.

తొగుట మండలం లింగంపేటకి చెందిన గొడుగు నర్సింహులు - జయమ్మలది మధ్యతర గతి రైతు కుటుంబం. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. వ్యవసాయం చేసుకుంటూ ఆ దంపతులు ఎంతో కష్టపడి తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించారు. పెద్దకూ తురు స్రవంతి ఇటీవల గురుకుల జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించి విధులు నిర్వహిస్తున్నారు. రెండవ కూతురు సుకన్య కానిస్టేబుల్ ఉద్యో గానికి ఎంపికై సిద్దిపేట వన్‌టౌన్‌లో విధులు నిర్వహిస్తు న్నారు. చిన్న కొడుకు దామోదర్ అక్కలను ఆదర్శంగా తీసు కుని పోటీ పరీక్షల్లో పాల్గొని 2022లో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టీఎస్ఎస్‌పీ) కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికై ప్రస్తుతం ట్రైనింగ్‌లో ఉన్నారు. ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో ఆ కుటుంబంలో సంతోషానికి అవ ధులు లేకుండాపోయాయి.



ఇద్దరు కూతుళ్లు, కొడుకుతో నర్సింహులు-జయమ్మ దంపతులు

ఎక్సైజ్ ఎస్ఐ కావడమే ధ్యేయం

- గొడుగు సుకన్య, కానిస్టేబుల్



నా జీవితంలో మానాన్న నాకు పెద్ద హీరో. ఆయన కళ్లల్లో ఆనందం చూడటం కోసం ఇంకా కష్టపడతా. ప్రస్తుతం గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నా. ఎక్సైజ్ ఎస్ఐ కావడమే నా ధ్యేయం.

గ్రూప్ 1 సాధించడమే లక్ష్యం

- గొడుగు స్రవంతి, జూనియర్ లెక్చరర్



ప్రభుత్వ ఉద్యోగం కుటుంబ పరిస్థి తిని మారుస్తుంది. ఉద్యోగ సాధనలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అధిగమించి విజయ లక్ష్యాన్ని చేరుకోవాలి. నేను ఈ స్థాయికి చేరుకోవడానికి నాతల్లిదండ్రుల కృషి మరు వలేనిది. గ్రూప్-1 సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతా.

అక్కలే నాకు స్ఫూర్తి

- గొడుగు దామోదర్ (టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్)



మా అక్కలను స్ఫూర్తిగా తీసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమై టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించి ప్రస్తు తం ట్రైనింగ్‌లో ఉన్నాను. మా అమ్మ నాన్న కష్టం ఎప్పటికీ మరువలేను.



వరినాట్లకు ఇతర రాష్ట్రాల కూలీలు

కొన్నిరోజులుగా వర్షాలు కురవడంతో పొలం పనులు ఊపందుకున్నాయి. గతంతో పోలిస్తే ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి గ్రామాల్లో మహిళలు సుముఖత చూపడం లేదు. అందరూ ఒకేసారి పనులు చేపట్టడంతో ఉన్న కొద్దిమంది కూడా అందుబాటులో ఉండటం లేదు. ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు తక్కువ కూలి తీసుకుంటూ రోజులో ఎక్కువ విస్తీర్ణంలో నాట్లు వేస్తున్నారు. సమయం, ఖర్చు ఆదా అవుతుందని రైతులు కూడా ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలకు చెందిన కూలీల వైపు మొగ్గుచూపుతున్నారు.

- చిన్నకోడూరు, జూలై 31

శునకం దాడిలో బాలుడికి గాయాలు



గజ్వేల్, జూలై 31: శునకం దాడిలో బాలుడికి గాయాలైన సంఘటన గజ్వేల్ పట్టణంలో బుధ వారం చోటుచేసుకున్నది. గజ్వేల్‌లోని ఓ పాఠశా లలో ఎల్‌కేజీ చదువుతున్న జాఫర్ పాషా మధ్యా హ్నం భోజనం చేస్తున్నాడు. ఆ సమయంలో పాఠ శాలలోకి ప్రవేశించిన కుక్క బాలుడిపై దాడి చేసింది. గేటు తెరిచి ఉండడంతో ఈ దాడి జరిగినట్లు తెలుస్తు న్నది. కుక్క దాడిలో బాలుడికి గాయాలు కాగా పాఠశాల కరస్పాండెంట్ గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు.

కన్నతల్లిపై అఘాయిత్యం

- పోలీసుల అదుపులో నిందితుడు

మాసాయిపేట, జూలై 31: సభ్యసమాజం తలదిం చుకునేలా ఓ కుమారుడు తల్లిపైనే అఘాయిత్యా నికి పాల్పడ్డాడు. మద్యం మత్తులో ఆమెపై అత్యా చారయత్నం చేశాడు. ఈ ఘటన మెదక్ జిల్లా మాసాయిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన నిందితుడి భార్యాపిల్లలు ఊరికి వెళ్లారు. ఈనెల 29న మద్యం మత్తులో ఉన్న అతడు తల్లిపై అత్యాచారయత్నం చేయబోయాడు. ఆమె ప్రతిఘటించి అక్కడి నుంచి తప్పించుకుని బయ టపడింది. అయితే, కన్న కొడుకే ఇలా చేయడంతో షాక్‌కు గురైన ఆమె బుధవారం బంధువుల సహా యంతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చి జరిగిన విషయాన్ని చెప్పింది. పోలీసులు బుధవారం వారి ఇంటిని పరిశీలించి, బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆస్ప త్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసు కున్నట్లు సమాచారం.

దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువత చేతుల్లోనే

● సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి రూరల్, జూలై 31 : దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువత చేతుల్లోనే ఉన్నదని సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను బుధవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యాలు అవసరమని అన్నారు. దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువతరానికి సొంతమని, మార్పు రావాల్సింది కూడా యువతలోనే అన్నారు. కానీ దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యాలను కోల్పోయి, నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగంతో యువత పెడదారిన పడుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా జిల్లా కార్యదర్శి అనిల్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, డీవైఎఫ్ఐ నాయకులు బుచ్చయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి కెనాల్ భూ బాధితులతో ఆర్డీవో చర్చలు

- రిలే దీక్షల విరమించాలని కోరిన అధికారి
- స్పష్టమైన హామీ ఇస్తే చేస్తామన్నరైతులు



ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు

నర్సాపూర్, జూలై 31 : రిలే దీక్షలు చేస్తున్న సంగారెడ్డి కెనాల్ భూ బాధిత రైతులతో ఆర్డీవో చర్చలు జరిపారు. నర్సాపూర్ ప్రధానచౌరస్తా వద్ద కొనసాగుతున్న రిలే దీక్ష బుధవారంతో 20వ రోజుకు చేరుకున్నాయి. రైతుల వద్దకు ఎస్ఐ పుష్పరాజ్ వెళ్లి వారితో చర్చించి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లారు. రైతులతో చర్చలు జరిపిన ఆర్డీవో దీక్ష విరమించాలని వారిని కోరారు. ఎంతో విలువైన భూమిని కోల్పోతున్న తమకు స్పష్టమైన హామీ ఇస్తే తప్ప విరమించబోమని చెప్పారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని లిఖితపూర్వకంగా సమస్యలు తెలపాలని ఆర్డీవో కోరారు. కెనాల్ కోసం భూములు తప్పనిపరిస్థితులో తీసుకోవాల్సి వస్తే పరిహారంతో పాటు ఇతర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని భూబాదతులు ఆర్డీవోకు అందచేశారు.

సంగారెడ్డి, మెదక్ మున్సిపాలిటీలో బుధవారం పాలకవర్గ సమావేశాలను నిర్వహించారు. పారిశుధ్య లోపం, కుక్కల బెడద, తాగునీటి సరఫరా, అధ్వాన రోడ్లు, విద్యుత్ దీపాలు, తదితర సమస్యలపై వాడీవేడిగా చర్చ జరిగింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో పార్లమెంట్ ఎన్నికల ఖర్చు పేరిట నిధుల స్వాహా చేశారని కౌన్సిలర్లు మండిపడ్డారు. మెదక్ బల్దియాలో మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణ సదుపాయాల్లో బినామీలపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు.

వాడీవేడిగా

సంగారెడ్డి, మెదక్ మున్సిపాలిటీల్లో సర్వసభ్య సమావేశాలు



సంగారెడ్డి బల్దియా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సురేష్‌పవార్‌ను నిలదీస్తున్న కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్

సంగారెడ్డి టౌన్, జూలై 31 : సంగారెడ్డి బల్దియా కార్యాలయంలో బుధవారం చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి అధ్యక్షతన పాలకవర్గం సమావేశం కొనసాగింది. ట్రైనీ కలెక్టర్ మనోజ్ హాజరైన ఈ సమావేశంలో పలు సమస్యలపై కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను నిలదీశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఖర్చు పేరుతో మున్సిపల్ నిధులు స్వాహా చేశారని అధికారులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కౌన్సిలర్ కూన వనిత మాట్లాడుతు ఇటీవలజరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సిబ్బందికి తాగునీరు, మజ్జిగ తదితరాలను సరఫరా చేసినట్లు రికార్డుల్లో రాసి మున్సిపల్ నుంచి లక్షలాది రూపాయలు ఖర్చుచేయడమేంటని అధికారులను ప్రశ్నించారు. గతేడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ సిబ్బందికి గౌరవభృతి అందజేసినట్లు అప్పటి కమిషనర్ లక్షలాదిరూపాయలు స్వాహా చేశారని ఆరోపించారు. ఎన్నికల ఖర్చుపై ఎలాంటి ఆడిట్ ఉండదనే ఉద్దేశంతో మున్సిపల్ అధికారులు నిధులను వాడుకోవడమేంటని ప్రశ్నించారు. మరో కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ మాట్లాడుతు వైకుంఠ రథంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఫొటో ఉండడాన్ని జీర్ణించుకోలేక ఆ వాహనాన్ని మూలన పడేశారని విమర్శించారు. కౌన్సిలర్లు పొన్న రాజేందర్‌రెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, నాయికోటి రామప్ప తదితరులు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని, ఇంటింటి చెత్తసేకరణ సక్రమంగా నిర్వహించడం లేదని ధ్వజమెత్తారు. అనేక వార్డుల్లో వీధిదీపాలు వెలుగడంలేదన్నారు. వీధికుక్కల బెడదను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. వీధి కుక్కల నివారణ పేరిట ప్రతియేట లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో కుక్కలను అరికట్టడం లేదని ఆరోపించారు. మున్సిపల్ డీఈఈ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం స్పెషల్‌డెవలప్‌మెంట్ కింద కేటాయించిన రూ.20కోట్ల పనులు రద్దయ్యాయని, వాటితో పాటు పట్టణాభివృద్ధికి మరో రూ.30కోట్లు అవసరమంటు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సురేష్‌పవార్, టీపీవో కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ దుకాణసముదాయాల్లో బినామీలు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 31: చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అధ్యక్షతన బుధవారం మెదక్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణాల్లో ఉన్న బినామీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ గతంలోనే అవకాశం ఇచ్చామని, ఇప్పటికే 30 ఏళ్ల లీజు కొనసాగినందున వీలుకాదని తెలిపారు. అలా అయినప్పుడు బినామీలను గుర్తించి నిజమైన వ్యాపారులకు అవకాశమివ్వాలని సభ్యులు కోరారు. అంతేగాకుండా మార్కెట్ ధరలకనుగుణంగా అద్దెలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల ముందు చిరువ్యాపారులు తోపుడుబండ్లు పెట్టుకుంటే వారి వద్ద దుకాణాదారులు అధికంగా అద్దె వసూలు చేస్తున్నారని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై ఆలోచించాలని కమిషనర్ జానకీరాంసాగర్‌ను చైర్మన్ ఆదేశించారు. మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు ప్రమాదాలకు లోనై ప్రాణాలు కోల్పోతున్నారని, సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఇన్సురెన్స్ చేయించేలా చూడాలని కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు కోరారు. ఔరంగాబాద్ శివారులో చికెన్, కొబ్బరిబొండాల చెత్తాచెదారాలను పారబోస్తున్నారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ భీమరి కిషోర్ కోరారు. మున్సిపాలిటీలో విలీనమైన తన వార్డు రెవెన్యూ భూ హద్దులు నిర్ణయించాలన్నారు. కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మేఘమాల మాట్లాడుతూ కుక్కలు, కోతల బెడద తీర్చాలన్నారు. తాగునీటిలో చెత్తాచెదారాలు వస్తున్నాయని మండిపడ్డారు. ప్రతీ కౌన్సిల్ సమావేశంలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడం లేదని కో-ఆప్షన్ సభ్యుడు గంగాధర్ ఆగ్రహంవ్యక్తం చేశారు. చైర్మన్ చంద్రపాల్ బదులిస్తూ చెత్తాచెదారాలు వేసే వారిపై జరిమానాలు విధించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. కుక్కలను త్వరలోనే పట్టిస్తామని, ఎనిమల్ కేర్ సెంటర్‌ను కూడా మరో 20 రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, కమిషనర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మెదక్ కమిషనర్‌తో మాట్లాడుతున్న చైర్మన్ చంద్రపాల్

నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు

- తల్లి పాల ప్రాముఖ్యంపై అవగాహన కార్యక్రమాలు
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి అర్బన్, జూలై 31 : తల్లిపాల వారోత్సవాలను నేటి నుంచి ఏడో తేదీ వరకు నిర్వహించనున్నట్లు సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో సీడీపీవో, వైద్య శాఖ అధికారులతో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల నిర్వహణ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ అంగన్‌వాడీ సెంటర్ల పరిధి, సబ్ సెంటర్లు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్పత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ కార్యాలయం, డీఆర్డీఏ, మెప్మా, ఆరోగ్య శాఖ సిబ్బంది, పత్రిక, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వంద శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగేలా చూడాలన్నారు. ముర్రుపాలు పట్టించే విధానం 58శాతం మాత్రమే ఉందన్నారు. తల్లిపాలు, ముర్రుపాల ప్రాముఖ్యంపై ఈ ఏడాది ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇచ్చిన ప్రణాళిక ప్రకారం సామాజిక వేడుకలు, ఆస్పత్రుల సందర్శన, గృహ సందర్శనలు, ఎస్‌హెచ్‌జీ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా ఏడు నెలల నుంచి రెండు సంవత్సరాల పిల్లలకి బాలామృతం, బాలామృతం ప్లస్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమాధికారి లలితకుమారి, డీఈవో వెంకటేశ్వర్లు, డీపీవో సాయిబాబా, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డా.గాయత్రీదేవీ, సీడీపీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

మెదక్ కల్చరల్, జూలై 31 : నేటి నుంచి తల్లి పాల వారోత్సవాన్ని నిర్వహించనున్నామని, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని మెదక్ జిల్లా ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ తెలిపారు. 'అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యాన్ని చాటుదాం' అనే థీమ్‌తో ముందుకెళ్లున్నట్లు పేర్కొన్నారు. పుట్టిన ప్రతీ శిశువు ఆయురారోగ్యాలతో ఉండేందుకు మాతృ పాలు దోహదం చేస్తాయని తెలిపారు. పుట్టిన వెంటనే పాపకు ముర్రుపాలను అందించడం, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించేలా చూడడం, రెండు సంవత్సరాల వరకు కొనసాగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.



ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ

నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో వాహనాల తనిఖీలు



కందిలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న వాహనాలు

- సరైన పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు సీజ్

కంది, జూలై 31 : మాదకద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు బుధవారం కందిలోని 65వ నంబరు జాతీయరహదారిపై తనిఖీలు నిర్వహించారు. మెగా వెహికిల్ చెకింగ్ పేరుతో నార్కోటిక్ బృందంతో కలిసి డాగ్‌స్క్వాడ్‌తో సంగారెడ్డి పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సాయంత్రం ఐదు గంటలకు దాదాపు 30 మంది పోలీసు జాగిలంతో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు, సరైన నంబర్‌ప్లేట్లు, లేని 42 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్‌ను చేశారు. ఈ తనిఖీల్లో సంగారెడ్డి రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ వినయ్‌కుమార్, ఇంద్రకరణ్ ఎస్ విజయ్ కుమార్ ఏఎస్ఐలు, పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం మీట్‌కు 732 మంది టీచర్లు

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్, జూలై 31 : పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించనున్నట్లు మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన టీచర్లతో సీఎం మాట్లాడనున్నారన్నారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసే మీటింగ్‌కు జిల్లాలో ప్రమోషన్లు పొందిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయులను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 732 మందికి ప్రమోషన్‌లు వచ్చాయని, వారందరికీ సమాచారం అందించాలన్నారు. ఏర్పాటు చేసిన రూట్ బస్సు పాయింట్ల వద్ద ఉదయం 8:30 గంటల వరకు టీచర్లు చేరుకోవాలన్నారు. తరలివెళ్లే ఉపాధ్యాయులకు అన్నిఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డీఈవో రాధాకిషన్, డీఎం సురేఖ, గురుకుల సొసైటీల అధికారులు పాల్గొన్నారు.

మెదక్ డీఎఫ్‌వోగా జోజీ

మెదక్ మున్సిపాలిటీ, జూలై 31 : మెదక్ జిల్లా అటవీ అధికారి(డీఎఫ్‌వో)గా ఎం.జోజీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జోజీ హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ డీఎఫ్‌వోగా పనిచేసిన రవిప్రసాద్ జగిత్యాల డీఎఫ్‌వోగా బదిలీపై వెళ్లారు. కాగా జోజీ గతంలో మెదక్ వన్యప్రాణి అభయారణ్యం డీఎఫ్‌వోగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతల అనంతరం కింది స్థాయి అధికారులతో జోజీ సమావేశమయ్యారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి

- చిన్నకిష్టాపూర్ ఎక్స్‌రోడ్‌లో డివైడర్‌ను ఢీకొని యువకుడు
- తిమ్మారెడ్డిపల్లి శివారులో లారీ సడెన్ బ్రేక్‌తో కారులోని వ్యక్తి
- ధర్మసాగర్ గేట్ వద్ద కారును బైక్ ఢీకొనగా మరొకరు
- పోతిన్‌శెట్టిపల్లిలో రెండు బైక్‌లు ఢీకొనడంతో మహిళ



డివైడర్‌పై దర్శన్ మృతదేహం

కుకునూరుపల్లి, జూలై 31 : ద్విచక్రవాహనాన్ని అతివేగంగా నడపడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనగా యువకుడు మృతిచెందిన ఘటన కుకునూరుపల్లి మండలంలోని చిన్నకిష్టాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద చోటుచేసుకున్నది. ఎస్ఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన దర్శన్(19) తన తండ్రి బైక్‌ను తీసుకొని సొంత పని నిమిత్తం మంగళవారం సాయంత్రం సిద్దిపేటకు వెళ్లి బుధవారం రాత్రి తిరుగుప్రయాణమయ్యాడు. అతివేగంతో బైక్‌ను నడుపుతుండగా అర్ధరాత్రి రెండు గంటల సమయంలో చిన్నకిష్టాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దర్శన్ కింద పడిపోవడంతో తలకు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీకి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు.

లారీని కారు ఢీకొనడంతో ఒకరు



కారులో చంద్రశేఖర్ మృతదేహం

కొండపాక, జూలై 31 : ముందు వెళ్తున్న లారీ హఠాత్తుగా బ్రేక్ వేయడంతో వెనకాలే ఉన్న కారు లారీని బలంగా ఢీకొట్టగా ఒకరు మృతిచెందిన సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో బుధవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా కీసర నాగారం గ్రామానికి చెందిన గుడ్ల చంద్రశేఖర్(58) కరీంనగర్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. సొంత కారులో మంగళవారం కరీంనగర్ వెళ్లి తిరిగి బుధవారం ఉదయం హైదరాబాద్‌కు వెళుతుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో అతివేగంగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేసింది. వెనుకనే ఉన్న చంద్రశేఖర్ కారు కంట్రోల్ కాక లారీకి ఢీకొట్టుకుంది. దాంతో ఆయన ఛాతికు స్టీరింగ్ గుద్దడంతో తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

రుణమాఫీ కోసం బ్యాంక్‌కు వెళ్లి వస్తూ మరొకరు



గోపిలాల్ మృతదేహం

కౌడిపల్లి, జూలై 31 : కారును బైక్ ఢీకొనడంతో ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని ధర్మసాగర్ గేట్ సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. మృతుడి కుటుంబీకుల తెలిపిన వివరాల ప్రకారం.. కొల్చారం మండలంలోని ఏనిగండ్ల గ్రామ పంచాయతీలోని దుంపలకుంట తండా కు చెందిన కొర్ర గోపిలాల్(42) కొంతకాలంగా రంగారెడ్డి జిల్లా మేడ్చెల్‌లోని ఓ పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. గోపిలాల్ భార్య లలిత పేరిట రంగంపేటలోని ఎస్‌బీఐలో రూ.డెబ్బై వేల వ్యవసాయ రుణం ఉంది. మాఫీలో తన భార్య పేరు లేకపోవడంతో బ్యాంక్ వెళ్లి వివరాలు తెలుసుకున్నాడు. సాయంత్రం బైక్‌పై ఇంటికి బయలు దేరగా, మండల పరిధిలోని ధర్మసాగర్ గేట్ సమీపంలోనికి రాగానే ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు 108 అంబులెన్స్‌లో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే గోపిలాల్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఎదురెదురుగా వస్తున్న బైక్‌లు ఢీకొని మహిళ

మాసాయిపేట, జూలై 31 : ఎదురెదుగా వస్తోన్న రెండు బైక్‌లు ఢీకొనగా ఓ మహిళ మృతిచెందిన సంఘటన మాసాయిపేట మండల పరిధిలో బుధవారం చోటుచేసుకున్నది. చేగుంట ఎస్ఐ బాలరాజు వివరాల ప్రకారం.. శివంపేట మండలం పర్కిబండకు చెందిన గంటి శివలక్ష్మి(38) తన కుమారుడితో కలిసి బైక్‌పై చేగుంట మండలం చందాయిపేటకు వెళ్తున్నది. మార్గమధ్యంలో పోతిన్‌శెట్టిపల్లి వద్ద ఎదురుగా వస్తోన్న మరో బైక్‌ను ఢీకొనగా వెనుక కూర్చొన్న శివలక్ష్మి కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఆమె మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్ఐ తెలిపారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు కొత్త సబ్‌స్టేషన్లు

- పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టుగా మౌలిక వసతులు
- ట్రాన్స్‌కో మేడ్చల్ జోన్ సీఈ కె.సాయిబాబ

పటాన్‌చెరు, జూలై 31: అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో మెరుగైన విద్యుత్ సరఫరాకు చక్రపురికాలనీలో కొత్త సబ్‌స్టేషన్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని మేడ్చల్ జోన్ ట్రాన్స్‌కో ఆపరేషన్స్ సీఈ కె.సాయిబాబా తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ పరిధిలోని పీఎస్ఆర్ కాలనీ, సాయిఅంబికా కాలనీవాసులను నేరుగా కలుసుకుని విద్యుత్ సరఫరా ఎలా జరుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలో ట్రాన్స్‌కో రెవెన్యూ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చక్రపురికాలనీలో నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఆయన వెంట ట్రాన్స్‌కో సంగారెడ్డి సర్కిల్ ఎస్ఈ ఆపరేషన్ సి.మాధవరెడ్డి, పటాన్‌చెరు డివిజన్ ఆపరేషన్ డీఈ ఎల్.భాస్కర్‌రావు, ఏడీఈ ఎన్.దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో మేడ్చల్ జోన్ సీఈ సాయిబాబా

'వర్షాకాలం దృష్ట్యా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి'


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, జూలై 31: వర్షాకాలం దృష్ట్యా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి ఆదేశించారు. గజ్వేల్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కలకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ లేదా బ్లూక్రాస్ వారిని సంప్రదించి నివారణ చర్యలను చేపట్టాలన్నారు. వారితో మునిసిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, వైస్ చైర్మన్ జకీయోద్దీన్ ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో చిక్కిన వారికి జరిమానా

సిద్దిపేట క్రైం, జూలై 31: సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ సిబ్బందితో కలిసి గతంలో సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో 21 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని బుధవారం సిద్దిపేట కోర్టులో హాజరుపరచగా 21 మందికి రూ.13,000 జరిమానా, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

వాగులపై వంతెనలు నిర్మించేదెప్పుడు?

- ఈత కొడుతూ వెళ్లాల్సిన దుస్థితి
- వర్షాకాలంలో రైతులకు తప్పని తిప్పలు

హుస్నాబాద్‌రూరల్, జూలై 31: వర్షాకాలం వచ్చిందంటే చాలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడమే కాకుండా అటువైపు వెళ్లే రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మరాయి. పొంగిపొర్లుతున్న వాగులు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవల్సిందే. హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్- ఉమ్మాపూర్, కూచనపల్లి- మాలపల్లి, తోటపల్లి- గుడిబండ-పూసలతండా గ్రామాల మధ్య ప్రతీ ఏటా వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది.

చిన్న వర్షం వచ్చినా..

చిన్నపాటి వర్షాలు కురిసినా వాగుల ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అటు వైపు వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. వరదలు వచ్చినప్పుడు రైతులు ఈతకొడుతూ వాగులు దాటుతున్నారు. హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ బావులు, పొలాలకు వెళ్లాలంటే గుట్టల మధ్యన రెండు పెద్దవాగులు దాటి వెళ్తున్నారు.

పంపు డ్రైవర్లు వాగు దాటితేనే తాగునీరు

గుట్టలపైన మిషన్‌భగీరథ పంపుహౌజ్ కూడా ఉంది. 8 మండలాలకు తాగునీరు సరఫరా చేసే పంపు డ్రైవర్లు ఈ వాగులు దాటితేనే గ్రామాలకు నల్లానీరు సరఫరా అయ్యేది. ఈ వాగులు దాటుకుంటూ రైతులు తమ పొలాల వద్ద ఉన్న ఆవులు, గేదెల పాలుపిండుకుని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రావాలి. ఎన్నో ఏళ్ల నుంచి రైతులు పడుతున్న కష్టాలు తీర్చేందుకు వాగులపై బ్రిడ్జీలు నిర్మించాలని విన్నపాలు చేస్తున్నా? ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. గ్రామాల మధ్య ఉన్న వాగులపై వంతెనలు నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలనిగ్రామాల రైతులు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరుతున్నారు.


మహ్మదాపూర్‌లో పాల డబ్బాలతో వాగు దాటుతున్న రైతులు

ప్రాణాలు అరచేతిలో..

వర్షాకాలం వచ్చిందంటే వ్యవసాయ బావులకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. చిన్న వర్షం కురిసినా వాగులు పొంగిపొర్లుతుండడంతో ఈత కొడుతూ, తడుస్తూ జంటలుగా వెళ్లాల్సి వస్తున్నది. ఒక్కోసారి పాలక్యాన్లు వరదల్లో కొట్టుకుపోయి నష్టాల పాలవుతున్నాం. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి వాగుపై వంతెన నిర్మించాలి.

\- పొన్నం రవి, రైతు, మహ్మదాపూర్

పెద్ద వర్షం వస్తే వెళ్లలేని పరిస్థితి

పెద్ద వర్షం వస్తే బావుల వద్దకు వెళ్లలేని పరిస్థితి. వ్యవసాయ బావుల వద్ద పశువులు, పాడిగేదెలు ఉంటాయి, వాటిని సంరక్షణ చేసేందుకు రోజు వాగులు దాటుతూ వెళ్లాలంటే భయమేస్తున్నది. రైతులు ఇబ్బందులు గ్రహించి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వాగులపై వంతెన నిర్మించి మా కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

\- శీలం శంకర్, రైతు, మహ్మదాపూర్

దుబాయ్‌లో సిద్దిపేట యువకుడి మృతి


రాజు (ఫైల్)

చిన్నకోడూరు, జూలై 31: బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లిన యువకుడు మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్థులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోనెపల్లికి చెందిన తాళ్లపెల్లి రాజు గౌడ్ (36) సుమారు పది ఏళ్ల క్రితం దుబాయ్ వెళ్లాడు. జేబులలిలో ఓ కంపెనీలో కూలీ పనులు చేస్తున్నాడు. సుమారు ఏడాదిన్నర క్రితమే అతడు స్వదేశానికి వచ్చి వెళ్లాడు. మంగళవారం రాత్రి రాజు కంపెనీలో పని చేస్తుండగా గుండెపోటు రావడంతో కుప్ప కూలిపోయాడు. గమనించిన తోటి కూలీలు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. అక్కడి మిత్రులు కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య రజిత, కుమారుడు మనోజ్, కూతురు రుతిక ఉన్నారు.

పోలీస్ వాహనాలు కండీషన్‌లో ఉండాలి

- ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్


వాహనాలను తనిఖీ చేయిస్తున్న ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్

సిద్దిపేట క్రైం, జూలై 31: పోలీసు వాహనాలు కండీషన్‌లో ఉండాలని ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్ సూచించారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లోని పోలీస్ ప్రభుత్వ వాహనాలు కండిషన్ గురించి కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఆయన తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. డ్రైవర్ ప్రతిరోజు వాహనం కండీషన్ గురించి తెలుసుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు. వాటర్, ఆయిల్, బ్యాటరీ కండిషన్ గమనించాలని తెలిపారు. డ్రైవర్స్‌కు వాహన మేకనిజమ్ తప్పకుండా తెలిసి ఉండాలన్నారు. సమయపాలన పాటించాలని, ప్రతి ఒక్కరూ సీటుబెల్టు ధరించి వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ ఎంటీవో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ధరణికుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వాహనాల డ్రైవర్లు, యాంటి సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆ ఖర్చులతో మాకు సంబంధం లేదు

- గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు

గజ్వేల్, జూలై 31: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కార్యాలయ భవన ప్రారంభోత్సవ ఖర్చుతో తమకు సంబంధం లేదని మునిసిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు తెలిపారు. గజ్వేల్ మునిసిపల్ కార్యాలయం వద్ద బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. మునిసిపల్ భవన ప్రారంభోత్సవ ఖర్చుకు సంబంధించిన అవినీతిపై గతంలోనే తామంతా బహిరంగ పరిచామని తెలిపారు. అప్పటి కమిషనర్, మునిసిపల్ చైర్మన్, అధికారులు ముందుగానే నిధులను డ్రా చేశారని, ఈ విషయమై తామంతా ప్రశ్నిస్తే ఎప్పటికప్పుడు దాటవేస్తూ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారన్నారు. ఈ విషయమై తాము అధికారులను ఆర్టీఐ ద్వారా కూడా ప్రశ్నించామని, సరైన ఆధారాలు ఇవ్వనందున ఆర్టీఐ కమిషనర్‌కు అప్పీల్ చేశామని తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, మాజీ మంత్రి హరీశ్‌రావులకు కలసి చైర్మన్‌పై ఫిర్యాదు చేశామన్నారు. అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా చేతివాటం చూపే పనులకు నిధులు మంజూరు చేయడంతో అవిశ్వాసం ప్రవేశపెట్టామని, అవిశ్వాస అంశం కోర్టు పరిధిలో ఉండడం, పదవీ కాలం తక్కువగా ఉండడంతో అవిశ్వాస అంశాన్ని విరమించుకున్నట్లు తెలిపారు.


విలేకరులతో మాట్లాడుతున్న మునిసిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్

సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోని ప్రభుత్వం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మెరుగు మహేష్

సిద్దిపేట అర్బన్, జూలై 31: కాంగ్రెస్ హయాంలో సంక్షేమ హాస్టళ్లను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మెరుగు మహేష్ ఆరోపించారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని బాలుర సంక్షేమ హాస్టల్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నామని, హాస్టళ్లను పర్యవేక్షించడంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు పార్టీని కాపాడుకోవడంపై ఉన్న శ్రద్ధ విద్యాశాఖ మంత్రిని నియమించడంలో లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పయ్యావుల శ్యామ్‌యాదవ్, సురేష్, ఇషాక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ములుగు, జూలై 31: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాచారం శేఖర్ కోరారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో, మధ్యాహ్న భోజన కార్మికులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రవీణ్, మణి, ప్రణయ్ పాల్గొన్నారు.


ములుగు: సింగన్నగూడ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న శేఖర్

చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

దౌల్తాబాద్, జూలై 31: జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టబోయే చలో ఢిల్లీ కరపత్రాన్ని బుధవారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ రాక్యం శ్రీరాములు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. మాల అనుబంధ కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ, ఆగస్టు 7,8,9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, జాతీయ సామాజిక ఉద్యమకారులు దీక్షలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మండల యాదగిరి, జంగపల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్, గాజులపల్లి ప్రేమ్‌కుమార్, దొమ్మాట నక్క నరేష్, సురేష్, గొల్లపల్లి ప్రశాంత్, గొల్లపల్లి ప్రవీణ్, గొల్లపల్లి నవీన్ పాల్గొన్నారు.

కోహెడలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- తొలగించాలని ఏఈకి బీజేపీ నాయకుల వినతి


ఇళ్లపై ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

కోహెడ, జూలై 31: విద్యుత్ తీగలకు చెట్టు కొమ్మలు తగిలి మంటలు వస్తున్నాయని కోహెడ, కూరెళ్ల గ్రామాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న కాలనీలోని ఇళ్లపై 11 కేవీ విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో గాలి వీచినప్పుడల్లా మంటలు వస్తున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడినప్పుడు కరెంటు స్తంభం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ విద్యుత్ ప్రసరన జరుగుతున్నదని లైన్‌మన్, సంబంధిత శాఖ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కోహెడ మండల కేంద్రంలో ఇళ్ల మీదుగా ఉన్న కరెంటు వైర్లు తొలగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ శ్రేణులతో కలిసి ఏఈ రవీందర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రరెడ్డి, బీజేపీ నాయకులు కొండబత్తిని సతీష్, మామిడి కరుణాకర్, బండ సుమన్‌యాదవ్, ముంజ సాగర్, శ్రీకాంత్, ఎడ్ల రాజు, రవి ఉన్నారు.

'జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలి'

కోహెడ జూలై 31: అధికారంలోకి రాగానే ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ దానిని వెంటనే అమలు చేయాలని పీఏసీఎస్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు డిమాండ్ చేశారు. కోహెడలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 8 నెలలు గడిచినా ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. గడిచిన తొమ్మిది నెలల్లో గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్‌ల భర్తీ తప్ప కనీసం ఒక్క కొత్త నోటిఫికేషన్ కూడా ఇచ్చింది లేదని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ పేర్యాల లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు బండ వెంకటస్వామి, బబురు శ్రీనివాస్, ముంజ సంపత్, జాలిగం చంద్రయ్య, జగదీష్, తలారి నరసయ్య, లింగచారి, పెసరు సుధాకర్, జాన్, బాబు, పోతు సుదర్శన్, యాదగిరి, కిట్టు ఉన్నారు.

హామీలను కాంగ్రెస్ చిత్తశుద్ధితో అమల చేస్తుంది

- అల్వాల మాజీ సర్పంచు కిష్టయ్య

మిరుదొడ్డి, జూలై 31: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అల్వాల్ గ్రామమాజీ సర్పంచు ఎనగంటి కిష్టయ్య అన్నారు. ప్రభుత్వం రెండో విడుత రైతు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అల్వాల గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్షద్, గుట్టల్ తదితరులున్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్

మద్దూరు, జూలై 31: ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన కోట రాజు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యానికయ్యే ఖర్చులు భరించే ఆర్థికస్థోమత లేకపోవడంతో నాగపురి కిరణ్ రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన రూ.2.05లక్షలు ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఈమేరకు బుధవారం నాగపురి కిరణ్ ఎల్‌వోసీ మంజూరుపత్రాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, బచ్చల శ్రీనివాస్, తాళ్లపల్లి వీరేందర్, ఎర్రబచ్చల శ్రీకాంత్, ఈరి రాజు, రఘునందన్, ఈరి నరేశ్, అందె సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి దశ గుత్తులను తొలగించాలి

- వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి


ఆయిల్‌పామ్ మొక్కలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

మర్కుక్, జూలై 31: ఆయిల్‌పామ్ సాగులో మొక్కలకు వచ్చిన మొదటి దశ గుత్తులను తొలగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేందర్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని శివార్‌వెంకటపూర్ గ్రామ రైతు అశోక్ సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ తోటను బుధవారం ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్‌తో కలిసి సదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం మండలంలోని ఆయిల్‌పామ్ తోటలు గుత్తులు వేసే దశలో ఉన్నాయని, సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుంచి 18 నెలల్లో పూతకు వస్తాయన్నారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్య దూరం ఎక్కువ ఉంచుకుంటే తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మర్కుక్, జూలై 31: మండల పరిధిలోని పాములపర్తికి చెందిన దానమైన ముత్తమ్మ, కుమ్మరి బాలకృష్ణకు సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డితో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మనర్సింహులు, పార్టీ గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్, నాయకులు రాజయ్య, కిషన్, లక్ష్మణ్, నాగరాజు, పరుశురాములు, స్వామి, బాలకిషన్, నవీన్ పాల్గొన్నారు.

తపాలా బీమా చెక్కు అందజేత

దుబ్బాక, జూలై 31: మండలంలోని హబ్షీపూర్‌కు చెందిన అబ్బుల చంద్రకళ అనే మహిళ ఇటీవల గుండెపోటుతో మృతిచెందింది. మృతురాలి కుటుంబానికి మెదక్ నార్త్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌తో కలిసి తపాలాబీమా రూ 2,07700 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రవన్, నాయక్ తదితరులున్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

చేర్యాల, జూలై 31: చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ మాజీ సర్పంచు వల్లూరి శ్రీనివాస్ తల్లి సాయమ్మ (60) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి బుధవారం మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఇటీవల తాటిచెట్టుపై నుంచి కిందపడి యాలపాలైన బొందుగుల శేఖర్‌ను పరామర్శించి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

పేకాట స్థావరం పై దాడి

కొండపాక, జూలై 31: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో మంగళవారం రాత్రి చోటుచేసుకున్నది. తిమ్మారెడ్డిపల్లి శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు కుకునూరుపల్లి పోలీసులతో కలిసి దాడి చేశారు. తిమ్మారెడ్డిపల్లికి చెందిన కోల స్వామి, లెంకల రవి, వడ్డే మల్లేశం కొండపాకకు చెందిన మహేష్ పేకాట ఆడుతుండగా పట్టుకుని వారి నుంచి రూ.20,500 నగదు, ఒక మొబైల్ ఫోన్, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్.

'అసత్యప్రచారం తగదు'

చేర్యాల, జూలై 31: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి వేసవి కాలంలో కొనుగోలు చేసిన కూలర్ల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, ఈవిషయమై పలువురు అసత్యప్రచారం చేయడం సబబుకాదని ఆలయ ఈవో బాలాజీశర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూలర్ ఆన్‌లైన్ ధర రూ.12,700ఉందని, డీలర్ వద్ద తాము రూ.12,800 చొప్పున కొనుగోలు చేశామన్నారు.

ఇసుక డంపు స్వాధీనం

హుస్నాబాద్‌రూరల్, జూలై 31: మండలంలోని పందిల్ల గ్రామ శివారులో అక్రమంగా నిలువ చేసిన 40 టన్నుల ఇసుక డంపును సిద్దిపేట జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు మంగళవారం అర్థరాత్రి పట్టుకున్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

- డీఐఈవో హిమబిందు

మిరుదొడ్డి,జూలై 31: విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు గర్వంగా ఉంటుందని జిల్లా ఇంటర్‌మీడియేట్ విద్యాధికారి హిమబిందు అన్నారు. మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రైవేటు జూనియర్ కళాశాలల కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, రామచంద్రయ్య, శన్నోదేవి, చంద్రయ్య, నరేందర్, సంతోష్, కనకయ్య, మాధవి, సంధ్య, భాస్కర్, రఘువీర్, రేణుక, రమేష్, శ్రీనివాస్, అన్వర్, సత్యనారాయణ, గణేష్ తదితరులున్నారు.

'పిల్లల్ని గ్రూపులుగా విడదీయాలి'


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరాములు

మర్కుక్, జూలై 31: పిల్లల్ని గ్రూపులుగా విడదీయాలని మండల నోడల్ అధికారి వెంకటరాములు పేర్కొన్నారు. మండల పరిధిలోని మర్కుక్ ఉన్నత పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల నోడల్ అధికారి వెంకటరాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, వెంకటేశంలు హాజరై ఉపాధ్యాయులతో సమీక్ష జరిపారు. కార్యక్రమంలో నారెడ్డి రామకృష్ణారెడ్డి, ఎంపీయూపీఎస్ ఎర్రవల్లి దయాకర్‌రావు, సీఆర్‌పీ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సృజనాత్మక రచనకు ఉత్తరాలు దోహదం

- జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్

చేర్యాల, జూలై 31: విద్యార్థుల సృజనాత్మక రచనకు ఉత్తరాలు దోహదపడతాయని కడవేరుగు జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. బాలసాహిత్య రజతోత్సవాల్లో భాగంగా పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆగస్టు మొదటివారంలో నిర్వహించనున్న అవ్వాతాతలకు ఉత్తరం రాద్దాం రండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పాఠశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 30 పాఠశాలు ఎంపికవగా, అందులో కడవేరుగు పాఠశాలకు అవకాశం లభించిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ, చంద్రశేఖర్‌రావు, కృష్ణమూర్తి, లింగాచారి, రామకృష్ణ, అరుణ, సాజిదాబేగం పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత


ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఆకుల రజిత

హుస్నాబాద్, జూలై 31: జ్వరాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత సూచించారు. హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం సఫాయి అప్నా బీమారి భగావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

'సదరం క్యాంపును దివ్యాంగులు సద్వినియోగించుకోవాలి'

సిద్దిపేట అగ్రికల్చర్, జూలై 31: సదరం క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, క్యాంపు కోసం షెడ్యూలు విడుదల అయిందని జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి జయదేవ్ ఆర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1, 8, 22, 29ను సిద్దిపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాంపు నిర్వహిస్తామని, క్యాంపుకు వచ్చే దివ్యాంగులు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బియ్యం రేక్ పాయింట్ ప్రారంభం

గజ్వేల్, జూలై 31: గజ్వేల్ రైల్వేస్టేషన్‌లోని గూడ్స్‌షెడ్‌లో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బియ్యం ఎగుమతికి సంబంధించిన రేక్‌పాయింట్‌ను బుధవారం రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ రాజు ప్రారంభించారు. ఆయనవెంట స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, ఎడబ్ల్యూసీ డీఎం అజారుద్దీన్, టీఎం రామ్మోహన్, గోదాం ఇన్‌చార్జిలు రాజేశ్వర్‌రావు, నవీన్‌రావు, కార్తిక్ తదితరులు ఉన్నారు.

రావురూకులలో కూరగాయల సంత..

సిద్దిపేట రూరల్, జూలై 31: రైతులు పండించిన కూరగాయలను ఇతర గ్రామాల నుంచి వచ్చి అమ్ముకునేందుకు విశాలమైన స్థలంలో మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్ తెలిపారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం రావురూకులలో వారంతపు కూరగాయల సంతను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పర్శయ్య, నాయకులు నారాయణ, నీరటి ఆశోక్, నర్సింహులు, సునీల్, శ్రీకాంత్, శ్రీను, సత్తిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బాలేష్‌గౌడ్

మిరుదొడ్డి, జూలై 31: త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్‌గౌడ్ పేర్కొన్నారు. మిరుదొడ్డిలో బీజేపీ మండల అధ్యక్షుడు దేవరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నేరవేర్చే విధంగా ఒత్తిడి తెస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కానుగంటి శ్రీనివాస్, రోశయ్య, మల్లేశం, లింగం తదితరులున్నారు.

భువనేశ్వరీ మందిరంలో లక్షపుష్పార్చన


కమలపుష్పాల అలంకరణలో భువనేశ్వరీమాత

చేర్యాల, జూలై 31: భువనేశ్వరీమాత నామస్మరణ, లలితా సహస్రనామ పారాయణంతో చేర్యాల మండలం చుంచనకోట నారసింహ్మ గురుస్థానం, భువనేశ్వరీ మందిర పరిసరాలు ప్రతిధ్వనించాయి. వరంగల్‌కు చెందిన రాజరాజేశ్వరి ఆలయ భక్తజనబృందం మహిళాసభ్యులు 108మంది బుధవారం భువనేశ్వరీ మందిరాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని సామూహిక లలితా సహస్రనామపారాయణం, సౌందర్య లహరి పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి కమలపువ్వులతో కనులపండువగా లక్షపుష్పార్చన తదితర పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. మందిర నిర్వహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కొమురవెల్లి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా కనకయ్య


నియామకపత్రాన్ని అందజేస్తున్న ఉమారాణి

చేర్యాల, జూలై 31: బీజేపీ కొమురవెల్లి మండల ప్రధాన కార్యదర్శిగా తపాస్‌పల్లికి చెందిన పుట్ట కనకయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొమురవెల్లికి చెందిన పబ్బోజు రాజు నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం పార్టీ జిల్లా నాయకురాలు తోకల ఉమారాణి చేతులమీదుగా నియామకపత్రం అందించారు. ఆమెవెంట పార్టీ మండలాధ్యక్షుడు బూరుగోజు నాగరాజు ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగికి కలెక్టర్ సన్మానం


కలెక్టరేట్‌లో సరోజ ప్రభాకర్ దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట అగ్రికల్చర్, జూలై 31: జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సరోజ అంకితభావంతో విధులు నిర్వహించి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారని కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సరోజ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన సరోజ ప్రభాకర్ దంపతులను కలెక్టర్, అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌వో నాగరాజమ్మ, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, డీపీవో దేవకీదేవి, సెట్విన్ అధికారి అమీనా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, డీఎస్‌వో తనూజశ్రీ, కలెక్టరేట్ ఏవో రెహమాన్, డీపీఆర్‌వో రవి కుమార్, డీఎం సివిల్ సప్లై హరీష్, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీరామ్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జగత్‌కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులున్నారు.

- **గజ్వేల్:** ఉద్యోగి తన పదవీ కాలంలో చేసిన పనులే శాశ్వతంగా ఉంటాయని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి అన్నారు. గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పీవీ ఉమాశశి పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉమాశశి కళాశాల అభివృద్ధికి కృషిచేశారన్నారు.


గజ్వేల్: ప్రిన్సిపాల్ ఉమాశశిని సన్మానిస్తున్న మునిసిపల్ చైర్మన్ రాజమౌళి

- **మిరుదొడ్డి:** ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేసిన శ్రీనివాస్, వినయ్, భూపాల్, ప్రకాష్‌లు బదిలీపై వెళ్తుండడంతో బుధవారం వారిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, ఉపాధ్యాయులు దయాసాగర్‌రెడ్డి, రవిశేఖర్, భాగ్యమ్మ వెంకట్‌రెడ్డి ఉన్నారు.


మిరుదొడ్డి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బక్కి వెంకటయ్య